www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 20 | నవంబర్ | 2024
పేజీలు 8

## రైతుకు దారి చూపి తీరుతాం : తహసీల్దార్




# పెరిగిన ప్రయాణికులు..
# బస్సులు లేక ఇబ్బందులు..!

**-మహాలక్ష్మితో పెరిగిన మహిళల ప్రయాణాలు**
**-సగం అద్దె బస్సులే..**



(ఫైల్)

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఆర్టిసి బస్సుల్లో ప్రయాణించే వారు సరైన రీతిలో బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టిసి అధికారులు గతం కంటే బస్సుల సంఖ్య పెరిగిందని సంఖ్యాపరమైన వివరాలు వెల్లడిస్తున్నప్పటికీ వాస్తవ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ప్రతి బస్టాండ్‌లోనూ చాలా సేపు వేచి చూస్తే తప్ప బస్సు ఎక్కే పరిస్థితి లేదు. ఇక ఆర్డినరి, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో కాలు పెట్టడానికి కూడా చోటు ఉండడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టిసి పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులలో మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం లభించింది. గతంతో పోల్చినప్పుడు మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కానీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడానికి ముందు ఖమ్మం రీజియన్ పరిధిలో 2023 డిసెంబర్‌లో 397 బస్సులు ఉండగా నవంబర్ 2024 నాటికి 408 బస్సులకు పెంచారు. కానీ ప్రయాణికుల సంఖ్య ముఖ్యంగా మహిళా ప్రయాణికుల సంఖ్య సుమారుగా రెట్టింపు కాగా ఆ స్థాయిలో బస్సులు పెంచకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ఖమ్మం రీజియన్ పరిధిలో ఖమ్మం డిపోలో 2023లో మహాలక్ష్మి అనుమతించే బస్సులు 105 ఉండగా నవంబర్ 24 నాటికి 101కి తగ్గించారు. మధిర డిపోలో 57 ఉండగా 56కు తగ్గించగా సత్తుపల్లి డిపోలో గతంలో మహాలక్ష్మిని అనుమతించే బస్సులు 73 ఉండగా ఇప్పుడు వాటిని 72కు కుదించారు. భద్రాచలం డిపోలో 59 ఉండగా ఇప్పుడు 64కు పెంచారు. కొత్తగూడెం డిపోలో గతంలో 48 ఉండగా ఇప్పుడు 51కు, మణుగూరు డిపోలో మహాలక్ష్మి పథకం అమలయ్యే బస్సులు 41 ఉండగా ఇప్పుడు 45కు, ఇల్లందులో 14 ఉండగా ఇప్పుడు 19కు పెంచారు. ఖమ్మం రీజియన్‌లో గతంలో 397 బస్సుల ద్వారా మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించగా ఇప్పుడు ఆ సంఖ్య 408కు పెంచారు. మొత్తంగా కేవలం 11 బస్సులను పెంచారు. కానీ ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను పెంచకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. గతంలో ఖమ్మం రీజియన్ పరిధిలో మొత్తం బస్సులు 544 ఉండగా ఇప్పుడు 583కు చేరుకున్నాయి. మహిళా

మిగతా 2లో..

# సమస్యల పరిష్కారానికి
# అహర్నిశలు కృషి చేస్తా..




**ప్రజాపక్షం/లక్ష్మీదేవిపల్లి:** ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చెప్పేవిధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తంగా చేసి అందుకు కావాల్సిన నిధులను రాబడుతున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.

మిగతా 2లో..

**-అభివృద్ధి నిధుల మంజూరులో ప్రభుత్వంతో రాజీపడను : కూనంనేని**
**-మున్సిపాలిటీలో రూ.1.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

# స్థానిక ఎన్నికల్లో
# బిసి వర్గీకరణ సాధ్యం కాదు




**-బిసిలలో ఆధిపత్య కులాలకే లబ్ధి**
**-సర్వేకు సహకరించండి**
**-బిసి కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** వెనకబడిన తరగతులకు సంబంధించి ఎ,బి,సి,డి,ఈ వర్గీకణ తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్న కొన్ని కులాల కోరిక ఈ దఫాకు సాధ్యం కాదని తెలంగాణ వెనకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ తెలిపారు. ఇప్పటికే స్థానిక ఎన్నికలు వాయిదా పడడం వల్ల రావాల్సిన నిధులు రావడం లేదని అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానిక ఎన్నికల కోసం ఒత్తిడి చేస్తున్నారని ఆయన తెలిపారు. మంగళవారం తెలంగాణ వెనకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో వెనకబడిన తరగతుల జీవన స్థితిగతులకు సంబంధించి ఖమ్మం కలెక్టరేట్‌లో ఉమ్మడి ఖమ్మంజిల్లా బహిరంగ విచారణ చేపట్టారు. అనంతరం నిరంజన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిసి కమిషన్‌కు అనేక

మిగతా 2లో..

## పెరిగిన ప్రయాణికులు..

# బస్సులు లేక ఇబ్బందులు..!

(మొదటిపేజీ తరువాయి)

ప్రయాణికులను అనుమతించే బస్సుల సంఖ్య 11 పెరగగా ఇతర సర్వీసులను 28కు పెంచడం గమనార్హం. ప్రయాణికుల సంఖ్యను బట్టి బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ఖమ్మం రీజియన్‌లో అద్దె బస్సులే 40 శాతం ఉండగా మహాలక్ష్మి పథకం అమలయ్యే బస్సుల్లో సగానికి ఎక్కువగా ఉన్నాయి. ఖమ్మం డిపో పరిధిలో 64, మధిర డిపోలో 27, సత్తుపల్లిలో 54, భద్రాచలంలో 24, కొత్తగూడెంలో 29, మణుగూరు డిపోలో 32 మొత్తం 230 అద్దె బస్సులు ఉన్నాయి. ఇందులో పల్లె వెలుగులు 121 కాగా, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు 109 ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కొత్త బస్సులను కొనుగోలు చేస్తామని చెపుతున్నప్పటికీ ఆ పని చేయకపోవడం వల్ల ఇప్పుడు బస్సు ప్రయాణం నరక ప్రాయంగా మారింది. బస్సులతో పాటు పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా సిబ్బంది నియామకం జరపాలని ప్రయాణికులు కోరుతున్నారు. సిబ్బంది సరిపడ లేకపోవడంతో అద




నపు విధులు నిర్వహించాల్సి వస్తుందని దీని వల్ల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమని అందుకు తగినవిధంగా బస్సుల సంఖ్య, సిబ్బంది నియామకం చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తా..

(మొదటిపేజీ తరువాయి)

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని డిఎంఎఫ్ నిధులతో రెండో వార్డులో రూ.70లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎన్వోర్మెంట్ కేంద్రానికి 24వ వార్డులో రూ.50లక్షలతో నిర్మించనున్న సిసి డ్రైన్ నిర్మాణానికి, 25వ వార్డులో రూ.30లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను ప్రభుత్వంతో కొట్లాడి రాబడుతున్నామన్నారు. ఏ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి విమానాశ్రమం సాధించాలనే కల త్వరలో సాకారం కాబోతుందని, విమానాశ్రయం ఏర్పాటుతో మహా నగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణంతో పాటు నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల బోలపేతం రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, త్రాగునీరు వంట కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు చెప్పారు. కొత్తగూడెం మున్సిపాల్ వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా వేగవంతంగా చేపట్టాలని, అధికారులు,



ప్రజలు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, మున్సిపాల్ చైర్మన్ కాపు సీతామహాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్‌స్వామి, ఇంచార్జి తహశీల్దార్ డిఈ రవికుమార్, కౌన్సిలర్లు వేల్పుల దామోదర్, సత్యభామ, సహేరాబేగం, బోయిన విజయ్‌కుమార్, పి.సత్యనారాయణచారి, నాయకులు యూసుఫ్, మాచర్ల శ్రీనివాస్, అజీజ్, అబ్దుల్ రహమాన్, రోహినినాథ్, బండారి రాములు, నేరెళ్ల రమేష్, కటుకూరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులదే..



**-శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులదేనని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. పేదల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ పోరాటాలు సాగించిందని ఆయన తెలిపారు. రఘునాథపాలెం మండల పరిధిలోని పంగిడి గ్రామశాఖ ఆధ్వర్యంలో సిపిఐ శత జయంతి సందర్భంగా పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ సభ్యత్వాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలు, కర్షకులు, కార్మికుల పక్షాన సిపిఐ నిరంతరం పోరాటాలు సాగించిందన్నారు. ఎన్నో హక్కులను సాధించిన ఘనత సిపిఐ అని తెలిపారు. రఘునాథపాలెం మండలంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని సాగించి ఎంతో మంది గిరిజనులకు భూములు అందించిన ఘనత సిపిఐ పార్టీదన్నారు. శత జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు శ్రావణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్, మండల నాయకులు బానోత్‌రవి, జామ్లా నాయక్, రామా నాయక్, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా కలిగే దుష్ప్రభావాలపై అవగాహన

ప్రజాపక్షం/కూసుమంచి : మండల కేంద్రం లోని కూసుమంచి రైతు వేదికలో మంగళవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య హాజర య్యారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి వరి పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే దుష్ప్రభావాల గురించి రైతులకు వివరించారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధాన్యం మరియు పత్తి కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మరియు నేలకొండపల్లి ఏఈఓ లతో పామాయిల్ పంట సాగుపై సమీక్షించారు. కిష్టాపురం గ్రామంలో ఇటీవల నాటిన పామ్ ఆయిల్ మొక్కలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ తో కలిసి



సందర్శించారు. అనంతరం జక్కేపల్లి గ్రామంలో పంట అవశేషాలు తగలబెడుతున్న రైతుల పొలాలని సందర్శించి, ఈ విధంగా చేయడంవల్ల కలిగే దుష్ప్రభావాలను రైతులకు వివరించారు. వరి కొయ్యలను భూమిలో కలియదున్నడం ద్వారా భూమి యొక్క భౌతిక స్థితి మెరుగుపడుతుందని, భూమిలో సేంద్రీయ కర్బనం పెరుగుతుందని, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని, భూమిలోని తేమ శాతాన్ని కాపాడవచ్చు అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత, కూసుమంచి, నేలకొండపల్లి వ్యవసాయ అధికారులు వాణి, రాధ, టెక్నికల్ ఏవో అరుణ, ఉద్యాన అధికారి అపర్ణ, కూసుమంచి మరియు నెలకొండపల్లి మండలాల వ్యవసాయ విస్తరణాధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## రైతుకు దారి చూపి తీరుతాం : తహసీల్దార్

ప్రజాపక్షం/కూసుమంచి : ప్రజాపక్షం దినపత్రిక వార్తా కథను స్పందించిన కూసుమంచి తాసిల్దార్ డి కరుణ శ్రీ ఇటీవల కాలంలో ప్రజాపక్షం దినపత్రికలో మంత్రి మాట పట్టించుకోని తహసీల్దార్ కథనానికి కూసుమంచి రెవిన్యూ యంత్రాంగం ఇప్పటికి రెండు దఫాలుగా కదిలి మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన బాణాల రామలింగాచారి భూమిని సర్వే నెంబర్ 491లో సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పక్క రైతులు సర్వే కు సహకరించ పోవడంతో నాలుగు రోజుల్లో వారి అభిప్రాయం తెలపాలని లేని పక్షంలో నక్షత్రం రెవెన్యూ చట్ట ప్రకారం చట్టబద్ధంగా రైతుకు దారి చూపి తీరుతామని ఆమె అన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో తాసిల్దార్ కరుణ శ్రీ తోపాటు సర్వేర్లు సిబ్బంది పాల్గొన్నారు. గత రెండు సంవత్సరాలుగా బీడు బారిన భూమికి కూసుమంచి రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహించి రైతుకు దారి ఏర్పాటు చేస్తున్నందున నేలపట్ల గ్రామంలోనూ, పరిసర ప్రాంత సాటి రైతుల నుండి రెవిన్యూ అధికారుల పట్ల ఆశాభావం వ్యక్తమై రెవెన్యూ సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిసి వర్గీకరణ సాధ్యం కాదు

(మొదటిపేజీ తరువాయి)

దరఖాస్తులు వచ్చాయని వాటన్నింటిలో ప్రధానంగా బిసిలలో కూడా కొన్ని ఆధిపత్య కులాలకే పెత్తనం లభిస్తుందని కొన్ని కులాలు ఇంత వరకు చట్టసభలలో కాని, మరే ఇతర పదవులకు సంబంధించి కానీ ప్రాతినిత్యం పొందలేదని వినతులు సమర్పించారని ఆయన తెలిపారు. సర్వే అనేది ఒక సామాజిక బాధ్యతగా గుర్తించి అధికార యంత్రాంగానికి సహకరించాలని డిసెంబర్ తొమ్మిదిన సర్వే నివేదికను గౌరవ హైకోర్టుకు సమర్పిస్తామని నిరంజన్ తెలిపారు. సర్వేకు సంబంధించి రాజకీయ విమర్శలు చేస్తున్నారని అలా చేసి వెనకబడిన తరగతుల వారి జీవితాల్తో చిచ్చుపెట్టే ప్రయత్నం చేయవద్దని ఆయన సూచించారు. సర్వే అనేది ఒక యజ్ఞమని ఆ యజ్ఞానికి విఘ్నం కలిగించవద్దని ఆయన తెలిపారు. సంచార జాతులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని బిసి కమిషన్‌ను కోరారని అలాగే చాకలి కులస్తులను ఎస్సిలో చేర్చడంతో పాటు దోబీఘాట్ నిర్వహణ ఆ కులస్తులకే అప్పగించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారన్నారు. దూదేకుల ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ఆ కులం ప్రతినిధులు కోరగా మేదరకులాన్ని ఎస్టిలో చేర్చి ప్రభుత్వమే ముడి సరుకు అందించాలని వినతి సమర్పించారని నిరంజన్ తెలిపారు. ఏజెన్సీలోని గౌడ కులస్తులను ఎస్టిలో చేర్చాలని గంగపుత్రులకు సంబంధించి తప్పుడు ధృవీకరణ పత్రాలు ఇస్తున్నారని కొందరు ఫిర్యాదు చేశారని ఆయన సమావేశంలో వెల్లడించారు. బిసిలలో పలుకుబడి కలిగిన వారే ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారని కురుమలకు కుల ధృవీకరణ ఇవ్వడం లేదన్న విష యం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఖమ్మంలో సమీకృత మాంస మార్కెట్ గురించి ముఖ్యమంత్రితో చర్చిస్తామని నిరంజన్ తెలిపారు. ఎక్కువ మంది బిసి అట్రాసిటీ చట్టాన్ని తయారు చేయాలని సూచించారని ఖమ్మం జిల్లాలో అత్యధిక బిసిలు ఉన్నప్పటికీ చట్టసభలలో అందుకు తగిన రీతిలో ప్రాతినిధ్యం లభించడం లేదని తెలిపారు. మైనార్టీలకు సంబంధించి ఉర్దూ బోధనలో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, మైనార్టీ కార్పోరేషన్ కంపెనీ యాక్ట్ క్రింద ఏర్పాటు చేశారని మిగిలిన కార్పోరేషన్లను సొసైటీ యాక్ట్ క్రింద అమలు చేయడం వల్ల మైనార్టీలకు నష్టం జరుగుతుందని మైనార్టీ సోదరులు తెలిపారని నిరంజన్ తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు దౌర్జన్యానికి పాల్పడుతున్నాయని, విద్యార్థులను బంధిస్తున్నాయని దీనిపైన అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమల గిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, జిల్లా బిసి సంక్షేమ అధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కమిషన్ ఛైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రైతులకు మద్దతు ధర, బోనస్ జమచేయాలి

ప్రజాపక్షం/కూసుమంచి : ధాన్యం పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర తో పాటు, బోనస్ ను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులను రైతు ఖాతాలో జమ చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల




కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రైతు పండించిన సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటా కు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని ప్రకటించింది. అలాగే రైతు ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే రైతు ఖాతాలో ధాన్యం డబ్బులను జమ చేస్తానని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ నేటి కూడా రైతులకు డబ్బులు 48 గంటల్లో జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పోయిన యాసంగి పంటల సమయంలో నీళ్లు లేక మండలంలో రైతుల పంటలు ఎండి తీవ్రమైన నష్టాలను చవిచూశారని, అలాగే ఈ వర్షాకాలం పంటల వేసిన కొద్ది రోజులకే అధిక వర్షాలతో వరదలు వచ్చి పంట మొత్తం మునిగిపోయి. మండల ఇంచార్జి బుగ్గవీటి సరళ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులకే కేటాయించాలని, ఇండ్ల ఎంపిక లో అవకతవకలకు తావులేకుండా చూసుకోవాలని, గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని ఇందిరమ్మ కమిటీలలో సభ్యులుగా ఉన్నారని, అలా కాకుండా ప్రతి గ్రామంలో అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసి, ఆ కమిటీల ద్వారానే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్దిదారులు ఎంపిక చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళకు ప్రతినెల రూ .2500 ఇస్తానని చెప్పి నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని, తక్షణమే ప్రతి మహిళకు రూ. 2500 అందజేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శీలం గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు) మల్లెల సన్మతరావు, యడవెల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ఘటనపై విచారణ జరిపించాలి




**-ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి**
**-విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్‌కు వినతి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థిపై జరిగిన ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏసిపి రమణమూర్తి లను కలిసి మెడికల్ కళాశాల ఘటనపై విచారణ జరిపించాలని, బాధ్యులపై, ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, జార్జ్‌రెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు మందా సురేష్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జి. మస్తాన్‌లు మాట్లాడుతూ ములుగు జిల్లాకు చెందిన ఓ విద్యార్థి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడని వారు తెలిపారు. కళాశాల హాస్టల్‌లో ఉంటున్న ఆ విద్యార్థి ఈనెల 12న చైనీస్ స్టైల్‌లో హెయిర్ కటింగ్ చేయించుకున్నాడని సెకండ్ ఇయర్ విద్యార్థులు అది బాగాలేదని చెప్పడంతో మరల ట్రిమ్మింగ్ చేయించుకున్నాడని వారు తెలిపారు. విద్యార్థి హాస్టల్‌కు వచ్చే సరికి హాస్టల్‌లో యాంటీ ర్యాగింగ్ మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ విషయం తెలుసుకుని విద్యార్థిపై కోపోద్రిక్తుడై ఉన్నతాధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విద్యార్థికి గుండు గీయించాడన్నారు. ఇటువంటి అమానుష ఘటనలు చోటు చేసుకోవడం దారుణమన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తగు విచారణ జరిపి బాధ్యులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో మెడికల్ కళాశాల ఎదుట ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సుధాకర్, శివానాయక్, అజయ్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన హరే కృష్ణ మూమెంట్ బాధ్యులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హరే కృష్ణ మూమెంట్ సంస్థ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హరే కృష్ణ మూమెంట్ సంస్థ బాధ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు సహకరించాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో అల్పాహారాన్ని అందించే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. అల్పాహారాన్ని అందించేందుకు కిచెన్ షెడ్డు అవసరం ఉన్న విషయాన్ని సంస్థ బాధ్యులు తెలపగా వెంటనే జిల్లా ముజమ్మిల్ ఖాన్‌తో మంత్రి ఫోన్‌లో మాట్లాడి సంస్థకు కిచెన్ షెడ్డు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంస్థ బాధ్యులు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కలెక్టర్‌తో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని సూచించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ బాధ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు కౌటిల్య దాస్ రవి, సులోచన దాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోడిఫైడ్ సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



**-వింత శబ్ద కాలుష్యం కలిగించే 25 సైలెన్సర్లు తొలగింపు**
**-ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ద్విచక్ర వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన వారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మంగళవారం ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. 25 మోడిఫైడ్ సైలెన్సర్లు ఉన్న వాహనాలను గుర్తించి వాటిని తొలగించి రూ. 1,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొంత మంది యువత ద్విచక్ర వాహనాలకు సంబంధించి సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్చి వింత శబ్దాలు, అధిక శబ్దాలు వచ్చే వాటిని అమరుస్తున్నారని ఏసిపి తెలిపారు. ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేలా రోడ్లపై ఆకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కొంత మంది హారన్‌లను సైతం అదే తరహాలో అమరుస్తున్నారని అటువంటి వారి ఆటకట్టించేందుకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో దృష్టి సారించామన్నారు. నిబంధనలకు విరుద్ధగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మోడిఫైడ్ సైలెన్సర్లతో పట్టుబడితే వాటిని తొలగించి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. లైసెన్స్, నెంబర్ ప్లేట్ సక్రమంగా లేని, నెంబర్ ట్యాంపరింగ్ కలిగిన, నెంబర్ తుడిచి వేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మోహన్‌బాబు, ఆర్ఐ సాంబశివరావు, ఎస్ఐ రవి, సాగర్, వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలను పరిష్కరించండి



**-ఎంపికి వినతిపత్రం అందించిన**
**మధ్యాహ్న భోజన కార్మికులు**

**ప్రజాపక్షం/సత్తుపల్లి :** దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డికి వినతి పత్రం అందించారు సత్తుపల్లి మండల మాద్యాహ్న బోజన కార్మికులు.మంగళవారం ఖమ్మంలోని ఎంపి కార్యాలయంలో మద్యాహ్న బోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ ఆద్వర్యంలో మద్యాహ్న బోజన కార్మికులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు రామకృష్ణ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు ధరలు, కూరగాయల రెట్లు పెరుగుతున్నా విద్యార్డులకు అందించే మెనూ చార్జీలు మాత్రం పెరగటం లేదని,చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళదీస్తున్న మద్యాహ్న బోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా కమిటీ సభ్యులు తెలగారపు రామారావు, మద్యాహ్న బోజన వర్కర్స్ సీనియర్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రహీమున్నీసా, జరీనా, శ్రీలక్ష్మి ,దేవి, సత్యవతి, పూసి సీత, సక్కుబాయి, ఆర్.సీత,రాజ్యలక్ష్మి ,రమణ, జే.సీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ 107వ జయంతిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎంఎల్‌సిలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వహాక అధ్యక్షులు నాగండ్ల దీపక్‌చౌదరితో పాటు పలువురు నాయకులు ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధికి ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు ఎంతో పాటుపడ్డారని గుర్తు చేశారు. పంచవర్ష ప్రణాళికతో దేశాభివృద్ధి కోసం అడుగులు వేశారన్నారు. ఎన్నో సంస్కరణలకు బీజం వేసి విజయం సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుచ్చకాయల వీరభద్రం, కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు, రాపర్తి శరత్, బాణాల లక్ష్మ ణ్, చల్లా ప్రతిభారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. మంగళవారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 19, 22, 23 డివిజన్లలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్దిదారులకు మంజూరైన చెక్కులను మేయర్ పునుకొల్లు నీరజ ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. మొత్తం రూ. 15లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, కార్పొరేటర్ కమర్తపు మురళి, ఎండి ఖాదర్‌బాబా, సయ్యద్ మహ్మద్, నర్సింహారావు, భాస్కర్, రమేష్, ఝాన్సీ, రామకృష్ణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# పెద్దతండా సమస్యలపై వినతి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం పెద్దతండపంచాయతీ సమస్యలపై స్థానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని ఎంపిడీఓ కుమార్, గ్రామ కార్యదర్శి ఉమాకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇందిరమ్మకాలనీ, నాయుడుపేట గ్రామాలలో సుమారు 15సంవత్సరాలుగా నెలకొన్న సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందిగామ కృష్ణ, ఏటుకూరి ప్రసాద్‌రావు, మోరబోయిన పుల్లయ్య, కస్తాల ఆంతోని, ఏర్పుల శ్రీనివాస్, నందిపాటి లక్ష్మ య్య, పేరాల వీరబాబు, సుధాకర్, ఎస్‌కే జానీ, బి. వెంకన్న, ఎన్ సుజాత, కె. నిర్మల, వి.సుజాత, ఎస్.సీతమ్మ, మల్లిక, మరియ, స్వరూప పాల్గొన్నారు.

# రైతులు వరి కొయ్యలను కాల్చవద్దు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** వరి రైతులు ఎవరు కూడా వరిపంట కొయ్యలను కాల్చవద్దని మండల వ్యవసాయఅధికారి ఉమానాగేష్ రైతులకు సుచించారు. వరికొయ్యలను కాల్చడం ద్వారా నేలలో ఉండే సేంద్రియ, కార్బనం, పంట పెరుగుదలకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు నశించపోవడంతో పాటు పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందన్నారు. అంతేకాకుండా వాయు కాలుష్యము జరుగుతుందన్నారు. వరి కొయ్యలను నేలలో కలియదున్ని సింగిల్ సూనర్ ఫాస్పేట్ వేయడం ద్వారా మురిగి మంచి ఎరువుగా తయారై పంట ఎదుగుదలకు తోడ్పడతాయన్నారు. కావున వరి సాగు చేసే రైతులందరూ వరి కొయ్యలు కాల్చకుండా భూమి, పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు పంట అవశేషాలను కాల్చవద్దని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించినట్టు పేర్కొన్నారు.

# స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బూర మనోజ్ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులు తీవ్రంగ నష్టపోతున్నారన్నారు. ఈ నెల 19నుంచి చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరవదిక బందుతో సమస్య మరింత జఠిలంగా మారిందన్నారు. నాన్ ప్రొఫెషనల్ రూ.200వందల కోట్లు, ప్రొఫెషనల్ రూ.400వందల కోట్లను విడుదల చేయడంతో పాటు పర్సెంటెజ్‌లను కూడా మంజూరు చేయాలన్నారు.

# కార్మికుల్లో మమేకమైన సంఘం ఏఐటీయుసి

**-కార్మికుల అండగా నిలబడితేనే గుర్తింపు**
**-ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతుల్లో వక్తలు**
**-గౌతంపూర్‌లో ప్రారంభమైన ఏఐటీయుసి రాజకీయ శిక్షణా తరగతులు**




**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** కార్మికులు అనునిత్యం ఎదుర్కొంటున్న సమస్యలకు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాల్సిన బాధ్యత ఏఐటియుసి నాయకత్వంపై ఉందని, కార్మికుల పక్షం వహించి వారిని ఉద్యమాలవైపు నడిపిస్తేనే నాయకుడిగా గుర్తింపు లభిస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాలసిరెడ్డి సీతారామయ్య, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్, ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు పానుంటి పర్వతాలు, ఉమా మహేష్ అన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఏఐటియుసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయి రాజకీయ, సైద్ధాంతిక శిక్షణా తరగతులు చుంచుపల్లి మండల పరిధిలోని గౌతంపుర్ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ప్రారంభమయ్యాయి. శిక్షణా తరగతుల్లో నాయకులు మాట్లాడుతూ ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు కార్మికుల సమస్యలపై సత్వరమే స్పందించే తత్వాన్ని అలవరచుకోవాలని, కార్మికుల్లో మమేకమై పనిచేసినప్పుడే నాయకుడిగా గుర్తింపు లభిస్తుందని, ద్వారా సంఘధం బలోపేతం అవుతుందన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ బడా పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని, కార్మికులు పోరాడి సాధించు



కున్న హక్కులను తాకట్టు పొందుతుందని విమర్శించారు. కేంద్ర విధానాలపై కార్మిక వర్గం తిరగబడకుంటే ప్రమాదంలో నెట్టివేయబడతారన్నారు. ఏఐటియుసి శ్రేణులు కార్మికులను అప్రమత్తంగా చేస్తూ ఉద్యమాలవైపు నడిపించే బాధ్యతను స్వీకరించాలన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న శిక్షణా తరగతులను ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సాబీర్‌పాషా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సాబీర్‌పాషా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, జిల్లా నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కె.సారయ్య, వట్టికొండ మల్లికార్జున్‌రావు, భాస్కర్, ఎస్.విజయలక్ష్మి , భాస్కర్, వీరస్వామి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# స్కూల్ బస్ సీజ్

**-రూట్ పర్మిట్ లేందటూ స్కూల్ బస్సును సీజ్ చేసి, కేసు నమోదు చేసిన ఎంవిఐ శ్రీనివాసరావు**

**ప్రజాపక్షం/సత్తుపల్లి :** నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీ చైతన్య స్కూల్ బస్సును సత్తుపల్లి మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు మంగళవారం సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా నిబందనలకు విరుద్ధంగా పాఠశాల, కళాశాల బస్సులు నడిపినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవిఐ హెచ్చరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లిలో నిర్వహించిన వాహన తనిఖీలలో పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ బస్సును తనిఖీ చేయటం జరిగిందన్నారు. రూట్ పర్మిట్ లేకుండా నడుపుతున్నందను శ్రీ చైతన్య పాఠశాల బస్సును సీజ్ చేసి కేసు నమోదు చేయటం జరిగిందన్నారు. గత 5సంవత్సరాలుగా ప్రభుత్వ గుర్తింపు లేకుండా శ్రీ చైతన్య పేరిట స్కూల్ నడుపుతుండటం, ఈ పాఠశాలపై గతంలోనే ప్రజాసంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పలు మార్లు విద్యాశాకాదికారికి ఫిర్యాదులు అందినప్పటికి అధికారులు ఇప్పటివరకు సదరు పాఠాశాలపై చర్యలు




తీసుకోకపోవటం విడ్డూరం. విద్యా సంవత్సరం చివరికి వస్తున్న తరుణంలో నిబందనలకు విరుద్ధంగా అది కూడా రూట్ పర్మిట్ లేదంటూ పాఠశాల బస్సును సీజ్ చేయ్యటం పట్టణంలో తీవ్ర చర్చాంశనియమవ్వగా.ఆ పాఠశాలలో తమ పిల్లలను చదివిస్తున్న చిన్నారుల తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు.

# తెలంగాణ ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలి

**- ధాన్యం, సిసిఐ కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన వైరా ఎసిపి**

**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంగా ఉన్న మధిర మండలంలో తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని వైరా ఎసిపి రెహమాన్ సూచించారు. మంగళవారం మధిర మండలంలోని ఖమ్మంపాడు, ఇల్లూరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఇల్లూరు, రాయపట్నం, మహాదేవపురం గ్రామాల నుండి వచ్చిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, ఆంధ్ర బోర్డర్స్ నుండి వచ్చే ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని తెలిపారు. అనంతరం మధిర మండల పరిధిలోని సిసిఐ కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. పత్తి కొనుగోలు, ట్రాన్స్‌పోర్ట్ బిల్లులు తదితర అంశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటు



వంటి ఇబ్బందులు లేకుండా వరిధాన్యం, పత్తి కొనుగోలు జరపాలని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మధిర టౌన్ ఎస్సై సంధ్య, తహశీల్దార్ రాంబాబు, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఇతర పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జూలూరుపాడులో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు జూలూరుపాడు మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ, స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ హాజరై ఇందిరాగాంధి చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి శ్రీనివాసరావు, వైరా నియోజకవర్గ ఏ బ్లాక్ అద్యక్షులు నున్నా కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు నున్నా రంగారావు, కొలిపాక



వెంకటేశ్వర్లు, కొర్సా రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి వంశీ, మంద బాబు, రామిశెట్టి నాగేశ్వరరావు, గుగూలోత్ శ్రీనివాసరావు, భూక్యా అమ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యను దర్శించుకున్న భద్రాచలం న్యాయ్యమూర్తి

**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీ సీతారామ చంద్ర స్వామివారిని భద్రాచలం ప్రథమశ్రేణి న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన శివనాయక్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. గర్భగుడిలోని స్వామికి పూజలు చేసిన అనంతరం, ఆలయ ప్రాంగణంలోని శ్రీ లక్ష్మి తాయారమ్మ వారు, శ్రీ అభయాంజనేయ స్వామి వార్లను



పూజించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం తరుపున ఆయనకు షాలువాకప్పి మెమోంటోన్ అందజేశారు. అర్చకులు ఆలయ విశిష్టత గూర్తి న్యాయమూర్తికి వివరించారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

**ప్రజాపక్షం/భద్రాచలం :** భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ




సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకులు రమాకాంత్ మాట్లాడుతూ మహిళా శక్తికి మహోన్నత వ్యక్తిగా నిలిచిన నాయకురాలు ఇందిరా అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలనుతెచ్చి వారికి బ్రతుకుకు బాటలు వేశారని చెప్పారు. ఇందిరమ్మ పేరిట రేవంత్ సర్కార్ పేదలకు గూడు కల్పించేందుకు ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టారని, త్వరలో ప్రారంభం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్, తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, వెంకటరెడ్డి, పుల్లారావు, శ్రీను, తంబళ్ల కృష్ణార్జునరావు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**ప్రజాపక్షం/మధిర :** మండలంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో వేగాన్ని పెంచాలని ఖమ్మం ఆర్‌డిఓ జి.నర్సింహారావు సూచించారు. మంగళవారం మధిర మండల పరిధిలోని వంగవీడు, సిరిపురం గ్రామాల్లో పర్యటించారు. వంగవీడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ఆయన స్థానిక రైతులతో కొనుగోలు ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రం పరిధిలో నిబంధనల మేరకు రైతులు పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం సిరిపురం గ్రామంలో సామాజిక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న ఇంటికి వెళ్లి సర్వే తీరును పర్యవేక్షించారు. సర్వేకు సంబంధించిన కుటుంబ సభ్యుల వివరాలను పారదర్శకంగా సేకరించాలని, సర్వే నివేదికలో పొందుపరిచిన అన్ని అంశాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మధిర తహశీల్దార్ రాంబాబు, ఎంపిడిఓ వెంకటేవ్వర్లు, ఆర్ఐ భానుప్రసాద్, మురళీ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల కేంద్రంలోని రోమన్ కతోలిక మిషన్ పునీతులు పౌలు, పేతురు దేవాలయ 13వ వార్షికోత్సవం, సెమీ క్రిస్మస్ వేడుకలను 25న సోమవారం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని స్థానిక ఆర్సీఎం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2011 నవంబర్ 24న చర్చి ప్రారంభించడం జరిగిందని, 12 ఏండ్లు పూర్తి చేసుకొని, 13వ వార్షికోత్సవంలో అడిగిడుతున్న తరుణంలో, సోమవారం మర్కోడు, గుండాల, జన్నెలగూడెంలోని ప్రజలు, విశ్వాసులు 13వ వార్షికోత్సవం, సెమీ క్రిస్మస్ వేడుకలను సైతం అంగరంగ వైభవంగా కన్నుల పండుగలా వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడేకలను డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ శాంతాల్, దామరిస్, హెచ్ఎం మహిత, ఉమ్మడి ఖమ్మం జిల్లా జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు నాగేశ్వరరావు, రామ్మూర్తి, రాంబాబు, మరియ దళం మహిళల సారధ్యంలో 13వ వార్షికోత్సవం, సెమీ క్రిస్మస్ వేడుకలను పురవీధుల గుండా ప్రదర్శనలను నిర్వహిస్తూ, క్రైస్తవ భక్తులకు పరిశుద్ధ బైబిల్ ఉపన్యాసం చేసేందుకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని గురువులు అనేక మంది వస్తారని, ఆళ్లపల్లి ఆర్సీఎం విచారణ క్రైస్తవ భక్తులు, ప్రజల కోసం ప్రత్యేక పూజలను చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ మధిర :** భారతదేశ తొలి మహిళా ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ప్రధానిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఇందిరమ్మ సిద్ధాంతం పేద ప్రజల సంక్షేమానికి మార్గమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్య స్థానన చేసి ప్రజలందరికీ సుపరిపాలన అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, ఎస్టీసెల్ అధ్యక్షులు బాణావత్ వెంకటరమణనాయక్, కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, షేక్.బాజీ, సంగయ్య, యర్రగుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ల వెంబడి అస్తవ్యస్తంగా వ్యర్థ పదార్థాలు డంపింగ్

-దుర్వాసనతో ఇబ్బందిపడుతున్న ప్రజలు, వాహనదారులు
-కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలో రోడ్డు పక్కన డంపింగ్
-వ్యాపారులు కూడా శుభ్రత పట్ల బాధ్యత తీసుకోవాలి





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలో ఉన్న జాతీయ రహదారి ప్రక్కన ఇష్టానుసారంగా డంపింగ్ చేస్తున్నారు. రోడ్డుపైనే ఎక్కడబడితే అక్కడ డంప్ చేయడం వలన పారి శుద్ధ్యం తాండవిస్తుంది. ఆ ప్రాంతంలో పోవాలి అంటే బాటసారులకు వాహనదారులకు దుర్వాసన భరించాల్సిందే. అసలు బాధ్యతాయు తంగా ఉండాల్సిన వారు శుభ్రత పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొంతమంది వ్యాపారులు ప్రతిరోజు సాయంత్రం కూడా రోడ్ల ప్రక్కన ఇలా వ్యర్థ పదార్థాలు డంప్‌చేయడం ఎంతవరకు కరెక్ట్. అదేవిధంగా ఏదైనా ఫంక్షన్ చేసుకున్నప్పుడు కొంతమంది ఆ వ్యర్థ పదార్థాలను కూడా అక్కడే డంప్ చేస్తున్నారు. మరికొన్ని మున్సిపాలిటీ వాహనాలు కూడా ఆ ప్రాంతంలో డంప్ చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ శుభ్రత పరిశుభ్రత పట్ల బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్కడబడితే అక్కడ వ్యర్థ పదార్థాలు డంప్ చేయడం వలన వ్యాధులు ప్రబలుతాయి. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు ఆ చట్టుప్రక్కల ప్రాంతాల్లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఈ ప్రాంతం లోనే పంటల సాగు ప్రాంతంలో జాతీయ రహదారి ప్రక్కన సాగు ప్రాంతంలో జాతీయ రహదారి ప్రక్కన ఇలా వ్యర్థాలు డంప్ చేయడం వలన వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు జోక్యం చేసుకొని ఆ ప్రాంతంలో డంపింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పండ్ల వ్యాపారులతో, హోటల్స్ నిర్వాహకులతో అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించి రోడ్ల పైన వ్యర్థాలు డంప్ చేయకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# వరి కొయ్యల దహనంతో భూసారానికి ముప్పు

వైరా వ్యవసాయ సంచాలకులు కరుణశ్రీ





**ప్రజాపక్షం/వైరా:** వరి కొయ్యల దహనానికి ముప్పు వాటిల్లుతుంది. భూమి యొక్క సారం కోల్పోతుతుందని వైరా వ్యవసాయ సంచాల కులు కరుణశ్రీ అన్నారు. వైరా వ్యవసాయ సంచాలకులు కరుణశ్రీ ప్రజాపక్షంతో మాట్లా డుతూ వరి కోతలు కోసిన తర్వాత కొయ్యలకు నిప్పు పెట్టకుండా ఆ కొయ్యలపై, సూపర్ పాస్పేట్ చల్లితే 15 రోజుల్లో కొయ్యలు మురిగి భూమికి బలమైన పోషకాలు అందుతాయి అన్నారు. వరికోయలు అలా మురగబెట్టడం వలన ఎరువుల ఖర్చు తగ్గి రైతులకు పెట్టుబడి ఆదా అవుతుంది. అన్నదాతలు వ్యవసాయ అధికారులు సూచనలు తీసుకుంటే పంటల ఖర్చు తగ్గడంతో పాటు అధిక దిగుబడిని సాధించవచ్చుని తెలిపారు. ప్రస్తుతం రైతులు యాసంగి సాగుకు సన్నద్ధమవుతున్నారు. రైతులు ఎక్కువ శాతం హార్వెస్టర్లతో వానాకాలం పొలాలను కోశారు. కోతలు కోసేటప్పుడు వరి కొయ్యలు కాస్త పెద్దవిగా ఉంఆయి. రైతులు ఈ కొయ్యలను తొలగించేందుకు ఖర్చవుతుందని భావించి కోత కోసిన వరి కొయ్యలకు మంట పెట్టి కాల్చేస్తున్నారు. అలా కొయ్యలు కాల్చడం వలన వేడికి భూమిసారం కోల్పోతుంది అని తెలిపారు. వరి కొయ్యలను కలియదున్నడం వలన మురిగి భూసార శాతం పెరుగుతుంది. వరి కోతల తర్వాత దుక్కి దున్నేటప్పుడు సూపర్ పాస్పేట్ చల్లితే రెండు వారాల్లో వరి కొయ్యల క్రలు మురిగిపోతుంది. అలా వరి క్రలు మురగడం వలన భూమికి పోషకాలు అంది డిఏపి వాడకం సగం వరకు తగ్గుతుంది. వరి కోయలు కాల్చకుండా కలియదున్నితే ఎకరాకు టన్ను ఎరువు తయారవుతుందని కరుణశ్రీ తెలిపారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వలన నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుంది. వరి కొయ్యలు కాల్చడం వలన పొగతో వాతావరణం దెబ్బతింటుంది. వరి కొయ్యలు కాల్చకుండా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఏవోలు, ఏఈవోలు క్లస్టర్ల పరిధిలో ఇప్పటికే రైతులకు వరి కొయ్యలు కాల్చడం వలన జరిగే నష్టాన్ని వివరిస్తున్నామని వైరా వ్యవసాయ సంచాలకులు కరుణశ్రీ తెలిపారు.

# ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలం కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో స్వర్గీయ దివంగత ప్రధాని ఉక్కుమ హిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్, కూసుమంచి క్యాంప్ కార్యా లయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసు కున్నారు. ఎన్నో సంస్కరణలు అమలు చేసి భారతదేశ పురోభివృద్ధికీ బాటలు వేశారని కొనియాడారు. అందుకే ఆమెకు ఉక్కు మహిళా అనే పేరు వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జుకూరి గోపాల్ రావు, కూసుమంచి మాజీ ఎంపిటిసి మాదాసు ఉపేం దర్,మాజీ సర్పంచ్ చెన్నా మోహన్, పెంద్ర అంజయ్య, సాజీద్ పాషా,లింగా రెడ్డి, దాసోజు వెంకటేశ్వర్లు, బొల్లికొండ శ్రీను, బానోత్ పీర్యా నాయక్, భారీ వీర భద్రం, గుండా భూపాల్ రెడ్డి, కూసు మంచి గణపేశ్వరాలయం పాలక మండలి చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రావు, చిన్నం సంగయ్య, బెల్లంకొండ వెంకన్న, చాట్ల పరుశురామ్, గుడుపూడి రాధా కృష్ణ, అలేటి రాంబాబు, గుండా బుచ్చిరెడ్డి, కందుల వెంకన్న, బస్సా మాధవరెడ్డి, తేజావత్ బిక్షం, షేక్ నాగుల్ మీరా, తేజావత్ సైదా నాయక్,తిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అబ్దుల్‌కలీం హెచ్చరించారు. మంగళవారం ఏన్కూరు వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం జూలురుపాడు, ఏన్కూరు ట్రేడర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలురుపాడు, ఏన్కూరు మార్కెట్‌లో ఉదయం 7గంటల30 నిముషాలకు రైతుల సమక్షంలో జెండా పాట నిర్వహించా లని కోరారు. పత్తి రైతుల నుండి తరుగు, కటింగ్ తీయవద్దని ఆయన అన్నారు. ప్రతిరోజు మార్కెట్ యార్డ్‌లోని వేబ్రిడ్జిని రైతుల సమక్షంలో పరిశీలించాలన్నారు. మార్కెట్‌యార్డ్‌లోని కొనుగోళ్ళను తహశీల్దార్, ఎస్సై, ఆర్‌ఐలు పరిశీలిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ముత్తి లింగం, ఎస్సై రఫీ, మార్కెట్ కార్యదర్శి బజార్, ఆర్‌ఐ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం ఖానా పురం రైతువేదిక నందు జరిగిన రైతునేస్తం కాన్ఫరెన్స్ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో మాట్లాడటం జరిగింది. పత్తి పంటను జిల్లింగ్ మిల్లుల దగ్గర రైతులు అమ్మేటయ ప్పుడు సమస్యలు ఏమైనా ఉన్నాయా లేదా అని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మంత్రితుమ్మల నాగేశ్వరరావు అడిగి తెలుసుకు న్నారు. అదేవిధంగా వరి కొనుగోలులో ఏదైనా కేంద్రాల నిర్వహణ విధానం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. వరి పంటకు బోనస్ రూ.500లు పొందిన రైతులతో నేరుగా మంత్రి తుమ్మల మాట్లాడారు. వరి కోసిన తర్వాత వరి కొయ్యలను ఎవరు కాల్చవద్దని వరి కొయ్యలను భూమిలోనే కలియదున్ని భూమి కార్బనా శాతాన్ని పెంచాల్సిందిగా కోరడం జరిగింది. వరి కొయ్యలను కాల్చడం వలన కార్బనా శాతం తగ్గి భూమి నిశ్సారంగా మారుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్, విస్తరణ అధికారులు సపావత్ సైదులు, మేడా రాజేష్, పరిటాల వెంకటనర్సయ్య, ఆలూరి వాసంతి, వెంపటి కీరత రైతులు షేక్ లాల్‌మహ్మద్, తన్నీరు కిషోర్, సూరయ్య, మౌలాది, సాంబయ్య, రైతులు తదిత రులు పాల్గొన్నారు.

# పారుపల్లి వరలక్ష్మికి నివాళి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం విప్పల మడక గ్రామంలో ఇటీవల మరణించిన పారుపల్లి వరలక్ష్మి దశదిన కార్యక్రమం మంగళవారం విప్పలమడకలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు వరలక్ష్మి చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కట్టా కృష్ణార్జున్‌రావు, బాణాల వెంకటేశ్వర్లు, ముళ్ళపాటి సీతారాములు, లాల్‌మహ్మద్, కామినేని శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి దేవరాజు, సంజీవరావు, అప్పం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.10వేలు విలువ గల స్పోర్ట్స్ కిట్ వితరణ




**ప్రజాపక్షం/వైరా:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్య క్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వ ర్యంలో వైరా గవర్నమెంట్ హైస్కూల్ నందు రూ.10వేలు విలువ గల స్పోర్ట్స్ కిట్‌ను లయన్ మదన్‌మోహన్ రేపాల ఆర్థిక సహా యంతో అందించారు. 8,9,10 క్లాస్ విద్యా ర్థులకు యూత్ ఎంపవర్‌మెంట్ క్లాస్‌ని మద న్‌మోహన్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతి ధిగా పాల్గొన్న లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకర్‌రావు, ఆర్‌సి డిపిసి రావు, జెడ్‌సి వుంద్రు వరలక్ష్మి , జెడ్‌సి పెనుగొండ ఉపేంద్ర, గంగవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, సూర్యదేవర శ్రీధర్, జాలా మహాలక్ష్మి , మద్రికంటి రామ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాయి తోటల పరిశీలన



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని చెగోమ్మ లో సాగు చేస్తున్న బొప్పాయి తోటను మంగళవారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎం.వి మధుసూదన్ స్థానిక పాలేరు డివిజన్ ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి అపర్ణతో కలిసి సందర్శించి యాజమాన్యం పద్ధతులపై సూచనలు ఇచ్చారు. ఇంకా కూసుమంచి గ్రామం మరియు క్రిష్టపురం గ్రామ పరిధిలో కొత్తగా ఆయిలపామ్ సాగు చేస్తున్న ఆయిలపామ్ పంటలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్శన లో కూసుమంచి ఏడిఏ, ఎంఏఓకూసుమంచి, ఏఈఓ లు, రైతులు వీరాస్వామి, రమేష్ , సత్యనారావున రెడ్డి పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం





**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలం లోని రాజుపేట బజార్ గ్రామంలో మంగళవారం సాయంత్రం రెడ్డబోయిన కృష్ణయ్య ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూరీ ఇల్లు దగ్గం కాగా నిత్యవసర వస్తువులు, గృహ పరికరాలు పూర్తిగా దగ్ధం అయినాయి. సుమారు నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చని బాధితుడు తెలిపాడు.

# కుల భోజనాలు వద్దు.. జన భోజనాలు ముద్దు



**డిసెంబర్ ఒకటిన సకలజన భోజనాలు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రజలలో చైతన్యం పెరిగే కొద్ది కుల ప్రభావం పెరుగుతుందని కార్తీక మాస వన భోజనాల సందర్భంగా కుల విభజన జరుగుతుందని స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు కాకి భాస్కర్, సిపిఐ (ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఆరోపించారు. కుల భోజనాల సందడి పెరిగిందని ఈ కుల సమీకరణల ద్వారా రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారని వారు తెలిపారు. మంగళవారం మాస్‌లైన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భాస్కర్, అశోక్‌లు మాట్లాడుతూ కులాన్ని, మతాన్ని కూలిపోకుండా ప్రోత్సహించేందుకే ఇటువంటి వన భోజనాలను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు చైతన్యవంతమై ఈ కుల భోజనాలను బహిష్కరించాలని వారు పిలుపునిచ్చారు. ఆధిపత్య కులాలు తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవడం కోసం ఈ కుల భోజనాల పేరిట సమీకరణ చేస్తున్నారని దీనిని ప్రజలు గమనించాలని కోరారు. ప్రజాస్వామిక వాదులు, బుద్ధిజీవులు కుల భోజనాలను వ్యతిరేకించి జన భోజనాలను జయప్రదం చేయాలన్నారు. డిసెంబర్ ఒకటిన ఎస్ఎఫ్ఎస్ పాఠశాల వెనక మలీదు జగన్ మామిడి తోటలో ఏర్పాటు చేసిన సకల జన వన భోజనాలను జయప్రదం చేయాలని భాస్కర్, అశోక్‌లు కోరారు. మీడియా సమావేశంలో ఝాన్సీ, కొల్లేటి నాగేశ్వరరావు, కె. శ్రీనివాస్, శిరోమణి, శోభ, మంగతాయి, లక్ష్మణ్, రాకేష్, తేజానాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలి

**బిసి కమిషన్‌కు బిసి హక్కుల సాధన సమితి విజ్ఞప్తి**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర జనగణన తర్వాత చట్టసభలు, స్థానిక సంస్థల్లోనూ బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని బిసి హక్కుల సాధన సమితి ఖమ్మంజిల్లా కమిటీ కోరింది. మంగళవారం వెనకబడిన తరగతుల కమిషన్ బహిరంగ విచారణ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ నిరంజన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రూప్ 1కు సంబంధించిన జీవో నెం.29ని రద్దు చేసి జనరల్ సీట్లలోని కోటాను భర్తీ చేసిన తర్వాత బిసి రిజర్వేషన్ కోటాను పూర్తి చేయాలని, విదేశాలలో విద్యను అభ్యసిస్తున్న బిసి విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న రాయితీలను తక్షణం విడుదల చేయాలని కోరారు.కళాశాలలో ఫీజు రీయంబర్స్‌మెంట్, మెస్ ఛార్జీలను తక్షణం విడుదల చేయాలని, కేంద్రం, రాష్ట్రంలోనూ బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బిసి



గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని తాటి వెంకటేశ్వరరావు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ఆయన కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు, నాయకులు నూనె శశిధర్ తదితరులు ఉన్నారు.

# రోబోటిక్స్ ప్రయోగశాలను వినియోగించుకోండి





**ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో వర్క్‌షాప్**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మారిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో రోబోటిక్స్ ప్రయోగ శాలలను విద్యార్థులు వినియోగించుకోవాలని ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ ఎండి జాకీరుల్లా కోరారు. రోబోటిక్ మనుషుల జీవితాలలో ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం భౌతిక శాస్త్ర విభాగం, సోహం అకాడమీ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రోబోటిక్స్ అనుభవ పూర్వక అభ్యాసనం అనే అంశంపై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ జాకీరుల్లా మాట్లాడుతూ విద్యార్థులు అనుభవ పూర్వక బోధన ద్వారా మరిన్ని విషయాలను తెలుసుకుని ఈ రంగంలో ముందుండాలన్నారు. సోహం అకాడమీ రోబోటిక్ ఇంజనీర్ కె. రాహుల్, అడినో కంట్రోలర్ సెన్సార్స్ ఎలక్ట్రానిక్స్ మొదలగు 21 రకాల ప్రాక్టికల్ రోబోటిక్ అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ 21 అంశాలకు సంబంధించి అధ్యయనం పూర్తి చేసిన విద్యార్థులకు ధృవపత్రాలను అందజేశారు. దాదాపు 150 మంది విద్యార్థులు ఈ వర్క్‌షాపుకు బి. శ్రీనివాస్ అధ్యక్షత వహించగా భౌతికశాస్త్ర విభాగాధిపతి డా॥ అనిత, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏఎల్ఎన్ శాస్త్రి, ఐక్యూఏఎస్ కో ఆర్డినేటర్ డా॥ ఎన్.సునంద, భౌతికశాస్త్ర అధ్యాపకులు కె. కిరణ్‌కుమార్, రాజశేఖర్, సూరంపల్లి రాంబాబు, ధర్మయ్య, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు




**యాంటీ ర్యాగింగ్‌పై మెడికల్ విద్యార్థులకు సిపి అవగాహన**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ర్యాగింగ్‌కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విద్యార్థులకు సూచించారు. యాంటీ ర్యాగింగ్ చట్టంపై ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులకు డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి చంద్రశేఖర్‌తో కలిసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం అవగాహన కల్పించారు. మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సిపి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ర్యాగింగ్‌పై నిషేధం ఉందని తెలిపారు. ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఎవరైనా ర్యాగింగ్ చేసినా, ఎలాంటి ఇబ్బందులు పెట్టినా వెంటనే అధ్యాపకులకు తెలపాలని సూచించారు. చట్టాన్ని తెలుసుకుని మసులుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆనందంగా ఉండవచ్చునని తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసంపై దృష్టి నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని సిపి తెలిపారు. తోటి విద్యార్థినిల పట్ల సోదర భావంతో కలిసిమెలిసి విద్యను అభ్యసించాలని, అత్యుత్సాహానికి పోయి జైలుపాలై జీవితాలను అంధకారం చేసుకోవద్దని సిపి తెలిపారు. చట్టప్రకారం ర్యాగింగ్ శిక్షార్హమన్నారు. సీనియర్స్ జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడడం చట్టాన్ని అతిక్రమించినట్లవుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసిపి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఈనెల 21, 22 తేదీలలో ఖమ్మంజిల్లాలో జరిగే మాజీ మంత్రి హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు. మంగళవారం బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఎంఎల్‌సి తాతా మధుసూదన్ అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్‌రావు ఖమ్మంజిల్లా పర్యటనలో భాగంగా ఈనెల 21 సాయంత్రం ఆరు గంటలకు ఖమ్మం పెవిలియన్ మైదానం నుంచి జెడ్పి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు లగచర్ల బాధితులకు సంఘీభావంగా నిర్వహించే కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. 22న ఉదయం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను మాజీ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శిస్తారని తెలిపారు. రైతులను కలిసి పంట కొనుగోళ్లపై మాట్లాడతారని తెలిపారు.అనంతరం చింతకాని మండలం ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాల్లో పర్యటించి ఇటీవల మృతిచెందిన రైతు కుటుంబాలను మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శిస్తారన్నారు. అక్రమ కేసుల్లో అరెస్టయిన చింతకాని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, నాయకులు గుండాల కృష్ణ, ఖమర్, ఉప్పల వెంకట రమణ, బిచ్చాల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట



**ప్రజాపక్షం/ ఖమ్మం బైపాస్‌రోడ్డ్ :** ఖమ్మం నగరంలోని రవాణా శాఖ కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట (ఐఏఎస్) మంగళ వారం లెర్నింగ్ లైసెన్స్ పొందారు. లైసెన్స్ కోసం వచ్చిన ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లైన్‌లో నిలబడి ఫోటోలు దిగి సంతకం చేశారు. ఓ సాధారణ వ్యక్తిగా ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా నిబంధనల ప్రకారం లైనులో నిలబడ్డారు. లైసెన్స్ కోసం వచ్చిన ట్రైనీ కలెక్టర్‌కు ఖమ్మం ఇంచార్జి ఆర్టివో వెంకటరమణ స్వాగతం పలికారు. ట్రైనీ కలెక్టర్‌కు సంబంధించి పత్రాలను తనిఖీ చేసి లెర్నింగ్ లైసెన్స్ జారీ చేశారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి ఉద్యోగుల విధి విధానాలను పరిశీలించారు.

# ర్యాగింగ్ నిర్మూలనకు సహకరించాలి



**ప్రజాపక్షం/ మధిర :** ర్యాగింగ్ నిర్మూలనలో అందరి సహకారం అవసరమని, విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండి మంచిగా చదువుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలని మధిర టౌన్ ఎస్సై సంధ్య తెలిపారు. మంగళవారం మధిర హరిజనవాడ పాఠశాలలో ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ర్యాగింగ్ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయటం జరుగుతుందని, ర్యాగింగ్ నిర్మూనలో భాగంగా యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని, ఏమైనా ర్యాగింగ్ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థినిల పట్ల తోటి విద్యార్థులు గౌరవంగా , స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, హెడ్ కానిస్టేబుళ్లు ప్రకాశ్‌రావు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వంశరాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా వెంకట్రామయ్య



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** వంశరాజ్ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా మండల పరిధిలోని సదాశివునిపాలెం గ్రామానికి చెందిన వినుకొండ వెంకట్రామయ్య నియమితులయ్యారు.ఈ మేరకు మంగళవారం నియామక పత్రాన్ని నూతన అధ్యక్షుడు వెంకట్రామయ్యకు తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రదాన కార్యదర్శి పాండు, కోశాదికారి నారాయణ అందజేశారు.తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రదాన కార్యదర్శి పాండు,కోశాదికారి నారాయణ ఐటి సెల్ కన్వీనర్ వినుకొండ వెంకటేశ్వరరావు తదితరుల అద్వర్యంలో జిల్లా వంశరాజ్ సంఘం నాయకుల సూచనలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. జిల్లా ప్రదాన కార్యదర్శిగా కర్నాటి వీరభద్రం,గౌరవ అధ్యక్షులుగా చిల్లగుండ వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలిగా భయ్యా నర్మదా, ఉపాధ్యక్షులుగా కత్తి నాగేశ్వరరావు,కర్నాటి వెంకట్రావు,సలహాదారులుగా కర్నాటి వెంకటేశ్వర్లు, జంగం సత్యం,కృష్ణారావు,వినుకొండ వెంకటేశ్వర్లు, వెంకన్నలను నియమించారు. యువత అధ్యక్షులుగా కర్నాటి భద్రం, అధికార ప్రతినిధిగా వినుకొండ వెంకటేశ్వరరావు,కోశాధికారిగా భయ్యా రాము,లీగల్ అడ్వైజర్‌గా కటికాల వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగా విష్ణు,సత్యనారాయణ, పిడుగు సత్యం, సభ్యులుగా జక్కంపూడి వెంకట్, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, విశ్వనాదం, శారద,నాగేంద్ర, దుర్గవాణీలను నియమిస్తున్నట్లు రాష్ట్ర వంశరాజ్ కార్యవర్గం తెలిపింది.